ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
30-11-2024
శనివారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 84 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు



✍ జయభేరి, హైదరాబాద్ :

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యత క్రమాన్ని ఎంచుకోవాలని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సలహాదారు వెం నరేందర్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విధివిధానాలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించి పలు సూచనలు చేశారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయాలి. అందుకోసం అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలి. ముఖ్యంగా ఇందిరమ్మ యాప్‌లో ఎలాంటి లోపాలు, లోటుపాట్లు లేకుండా చూడాలి. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి. లబ్ధిదారులు ఎవరైనా ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకోవాలని ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలి. ఈ పథకం సమర్థవంతంగా కొనసాగించడానికి గృహ నిర్మాణ శాఖలో అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలి.

# ఒంటరి మహిళలే టార్గెట్




**ఒంటరి మహిళలు రైల్లో ప్రయాణం చేస్తున్నారా అయితే అలెర్టగా ఉండండి. ట్రైన్‌లలో ఒంటరిగా ఉన్న మహిళలే అతడి లక్ష్యం.. గొంతు నులిమి చంపి ఒంటి మీద ఉన్న బంగారు నగలు దోచుకెళ్ళడం అతడి నైజాం.. అతడో సైకో కిల్లర్.. తన వైకల్యాన్ని అవకాశంగా మలచుకొని దోపిడీలు, దొంగతనాలు, అత్యాచారాలు, హత్యలకు తెగబడ్డాడు.. జైలు నుంచి విడుదలైన 11 రోజుల్లోనే 5 హత్యలకు పాల్పడినట్టు గుజరాత్ పోలీసులు నిర్ధారించారు.**

■ 11 రోజుల్లో 5 గురు మహిళలు హతం


✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 29:

హరియాణాకు చెందిన రాహుల్ జాట్ అలియాస్ భోలు కర్మవీర్ ఈశ్వర్ జాట్ (29) ఆరాచకానికి కర్ణాటక లోని యాద్గిరి రైల్వే స్టేషన్ లో తెలుగు మహిళ రమణమ్మ బలయ్యారు. రాహుల్ జాట్ అయిదో ఏట పోలియో బారిన పడటంతో ఎడమకాలికి వైకల్యం ఏర్పడింది. 201819లో అతనిపై ట్రక్ దొంగతనం, ఆయుధాల రవాణాపై రాజస్థాన్, హరియాణా, యూపీ, ఉత్తరాఖండ్ లో కేసులున్నాయి.ఓ కేసులో జోద్పూర్ పోలీసులు అతన్ని జైలుకు పంపారు. విడుదలయ్యాక ఈ నెల 14న ఉద్వాడలో పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యువతి(19)ని మామిడితోటలోకి లాక్కెళ్లి హత్యాచారానికి పాల్పడ్డాడు. సైకో కిల్లర్ హత్య చేయాలనుకున్నప్పుడు రైలెక్కుతాడు. ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుంటాడు. అక్టోబరులో మహారాష్ట్ర సోలాపూర్ స్టేషన్లో మహిళను, కైతర్ ఎక్స్ ప్రెస్లో ఓ వృద్ధుడిని, హౌరా స్టేషన్ సమీపంలో హతమార్చాడు.

...మిగతాది 2 లో

# స్వర్ణాంధ్ర విజన్ 2047పై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష

■ డిసెంబర్ 12న ప్రజల సమక్షంలో విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ



✍ జయభేరి, అమరావతి :

2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ 1 గా నిలిపేందుకు ఉద్దేశించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిద్ధం చేస్తున్న విజన్ డాక్యుమెంట్ పై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత అసెంబ్లీ సమావేశాల్లో స్వర్ణాంధ్ర విజన్2047 డ్రాఫ్ట్ డాక్యుమెంట్ ను శాసనసభ ద్వారా ప్రభుత్వం ప్రజల ముందు ఉంచింది. నీతి ఆయోగ్ తో పాటు పలు ప్రతిష్టాత్మక సంస్థల భాగస్వామ్యంతో విజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నారు. ఇప్పటికే నిపుణులు, వివిధ ఏజెన్సీలు, మేధావులతో పాటు 17 లక్షల మంది నుండి విజన్ డాక్యుమెంట్ పై సూచనలు, సలహాలు ఇచ్చారు. అందరి అభిప్రాయాలు, ఆలోచనలను పరిశీలించి పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్ ను త్వరలో విడుదల చేసేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ 2047ను డిసెంబర్ 12వ తేదీన విద్యార్థులు, సామాన్య ప్రజల సమక్షంలో ఈ విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించనున్నారు. విజన్ కు సంబంధించి సీఎం చంద్రబాబు 10 సూత్రాలను ఇప్పటికే ప్రకటించారు. పేదరికం లేని సమాజం, ఉపాధికల్పన, నైపుణ్యం

...మిగతాది 2 లో

# మిర్యాల గూడ నుంచి సైబర్ నేరాలు



✍ జయభేరి, నల్గోండ, నవంబర్ 29:

తెలంగాణలో నమోదు అవుతున్న సైబర్ కేసుల్లో మరో సంచలనం నమోదు అయింది. నేరగాళ్లతో చేతులు కలిపిన తెలుగు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. అనుమానాస్పదంగా ఓ ప్రాంతంలో ఖాతాల్లోకి లక్షల్లో నగదు వచ్చి పడటాన్ని గుర్తించి విచారిస్తే అసలు గుట్టు వెలుగు చూసింది. వేర్వేరు రాష్ట్రాల్లో ఉంటూ వేలి కొనలతోనే వేల మందిని బురిడీ కొట్టించి కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు సైబర్ కేటుగాళ్లు. ఇలాంటి సైబర్ కేటుగాళ్లకు నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన వ్యక్తి సహాయం చేస్తున్నట్టు వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన కీలక విషయాలను పోలీసులు రాబట్టారు. సైబర్ క్రిమినల్స్‌తో ఉన్న లింక్‌లు మరింతగా తెలుసుకునేందుకు ఆయన్ని అరెస్టు చేసి విచారిస్తున్నారు. మిర్యాలగూడకు చెందిన అన్నభిమోజు

...మిగతాది 2 లో



# మూసీ ప్రక్షాళనకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం

■ ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

✍ జయభేరి, మంథని:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ఇజ్రాయెల్ సంసిద్ధత వ్యక్తం పట్ల ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు.

...మిగతాది 2 లో

# కాకినాడ పోర్టులో పవన్ తనిఖీలు

■ అధికారులు నాకు సహకరించడం లేదు- పవన్ కళ్యాణ్




✍ జయభేరి, కాకినాడ, నవంబర్ 29:

గంజాయికి ఆంధ్రప్రదేశ్ అడ్డాగా మారిందని, కాకినాడ పోర్టులోకి వెళ్లి స్టెల్లా అనే ఓడను పరిశీలించేందుకు వెళ్తే తనకు అధికారులు సహకరించలేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

...మిగతాది 2 లో

# మూసీ బ్యూటిఫికేషన్ కు తొలగుతున్న అడ్డంకులు

2 లో






# ప్రారంభం కానున్న చర్లపల్లి రైల్వే స్టేషన్

✍ జయభేరి, హైదరాబాద్, నవంబర్ 29:

చర్లపల్లి రైల్వే స్టేషన్‌లోని కొత్త శాటిలైట్ టెర్మినల్ శనివారం ప్రారంభం కానుంది. రైల్వే శాఖమంత్రి దీన్ని ప్రారంభించనున్నారు. ఈ స్టేషన్ తెలంగాణలో నాలుగో అతి పెద్ద రైల్వే స్టేషన్‌గా అవతరించబోతోందని అధికారులు చెబుతున్నారు.అత్యాధునిక హంగులు, సకల వసతులు, రూ.428 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి సిద్ధమైంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌నునవబంర్ 30న కేంద్ర

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఒంటరి మహిళలే టార్గెట్

కర్ణాటకలోనూ ఓ ప్రయాణికురాలిని హత్య చేశాడు. పుణెకన్యా కుమారి ఎక్స్ప్రెస్ లోనూ ఓ మహిళతో మాటలు కలిపి గొంతుకుతాడు బిగించి చంపేశాడు. వరుస హత్యలతో అప్రమత్తమైన మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, కర్ణాటక, గుజరాత్ పోలీసులు హంతకుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు.గుజరాత్లోని ఉద్వాడ స్టేషన్ సమీపంలో ఓ యువతి హత్యాచారం కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులకు మృతదేహం సమీపంలో ఒక సంచిని స్వాధీనం చేసుకున్నారు. అందులో దుస్తులు, తాడు, కత్తిని గుర్తించారు. చుట్టుపక్కల స్టేషన్లలోని 5 వేల సీసీ టీవీ కెమెరాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఉద్వాడ స్టేషన్ లో అనుమానితుడి గుర్తించి, అతడి ఫొటోను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లకు, జైళ్లకు పంపారు.కర్నూలు జిల్లాకు చెందిన రమణమ్మ కుటుంబం ఉపాధి కోసం కర్ణాటక చేరింది. హైదరాబాద్ లో ఉన్న పెద్ద కూతురుని చూసేందుకు తోర్నగల్ రైల్వే స్టేషన్లో ఈ నెల 23న రాత్రి బెళ్గావిమణగూరు ఎక్స్ ప్రెస్ ఎక్కారు. మరుసటి రోజు ఉదయం అత్తను తీసుకొచ్చేందుకు వెళ్లిన వెంకటేశ్ దివ్యాంగుల కోచ్ లో రమణమ్మ మరణించి ఉండటం గమనించాడు.కేసు నమోదు చేసిన రైల్వేపోలీసులు దర్యాప్తు చేపట్టారు. యాద్గిరి స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి ఆమెను టవల్ గొంతునులిమి హతమార్చిన తరువాత గుజరాత్ లోని వాపి స్టేషన్ చేరినట్టు గుర్తించారు. మృతురాలి ఫోన్ బెంగళూర్ లో స్విచ్ఛాఫ్ చేసినట్టు నిర్ధారించారు. అక్కడి పోలీసులు సీసీటీవీ కెమెరాలు పరిశీలిస్తున్న సమయంలో ప్లాట్ ఫాంపై కుంటుతూ నడుస్తున్న రాహుల్ ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పీటీ వారెంట్ పై అరెస్ట్ చేసి తీసుకొచ్చేందుకు సికింద్రాబాద్ రైల్వేపోలీసులు గుజరాత్ వెళ్లనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు.

## మిర్యాల గూడ నుంచి సైబర్ నేరాలు

నాగార్జున చారి స్థానికంగా ఓ పార్టీలో తిరుగుతూ లీడర్గా చెలామణి అవుతున్నాడు. ఈయనే ముంబైలో ఉంటూ సైబర్ నేరాలకు పాల్పడే వాళ్లకు సహాయం చేస్తున్నట్టు పోలీసులు పసిగట్టారు. అక్కడి నుంచి దుబాయ్లో ఉన్న మోసగాళ్లకు కూడా లింకులు ఉన్నట్టు అనుమానిస్తున్నారు. ఈ మధ్య కాలంలో మిర్యాలగూడకు చెందిన కొందరి అకౌంట్లలో భారీగా నగదు పడింది. రోజుల వ్యవధిలోనే లక్షల్లో నగదు పడటంతో బ్యాంకు అధికారులకు అనుమానం వచ్చింది. వారు ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. విచారణ జరిపిన పోలీసులకు సంచలన విషయాలు వెలుగు చూశాయి. మిర్యాలగూడలో ఉండే అమాయకుల పేర్లతో నాగార్జున చారీ అకౌంట్లు ఓపెన్ చేయించే వాడు. ముంబైలోని కేటుగాళ్లతో సంబంధాలు పెట్టుకొని ఈ ఖాతాల్లోకి నగదును జమ చేయించే వాడు. ఇందులో కొంత వాటా వాళ్లకు ఇచ్చి మిగతా నగదును నాగార్జున చారీ ఉంచుకునే వాడు.లక్షల రూపాయలు నగదు పడిన ఖాతాలను గుర్తించిన పోలీసులు, వారిని ప్రశ్నించారు. ఎక్కడి నుంచి ఎవరు వేస్తున్నారో తమకు తెలియదని... నాగార్జున చారీ చెప్పడంతో ఇలా చేశామని ఒప్పుకున్నారట. తమకు వాటా కింద కొంత నగదు ఇస్తారని మరికొంత తనే తీసుకుంటారని కూడా వివరించారు. దీంతో అదన్ని మూడు రోజుల క్రితం అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. అసలు ఈ ఆపరేషన్ ఎలా జరుగుతోంది. ఎక్కడి నుంచి ఎలా ఆపరేట్ చేస్తారనే విషయాలపై నాగార్జున చారీని పోలీసులు గ్రిల్ చేస్తున్నారు. మిర్యాలగూడ టు దుబాయ్ వయా ముంబై అన్నట్టు ఈ కేసు దర్యాప్తు సాగుతోంది.

## ప్రారంభం కానున్న చర్లపల్లి రైల్వే స్టేషన్

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించనున్నారు. దీంతో రేపటి నుంచే ఇది ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ రైల్వే స్టేషన్ మీదుగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు తోడు.. మరో 25 జతల రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. వాస్తవానికి ప్రధాని మోదీ దీన్ని ప్రారంభిస్తారని మొదట్లో చెప్పారు. కానీ.. ఇప్పుడు రైల్వే మంత్రి ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నారు.ఈ కొత్త టెర్మినల్ ఓపెన్ అయ్యాక హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గే అవకాశం ఉంటుందని రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 428 కోట్లతో ఈ స్టేషన్ను అభివృద్ధి చేశారు. ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కులేటర్లు ఏర్పాట్లు చేశారు. మొత్తం 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు చేశారు.ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా భవనం, సౌందర్య వంతమైన ముఖ్య ద్వారం నిర్మించారు. ఈ స్టేషన్ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్లో ఆరు టికెట్ బుకింగ్ కౌంటర్లు, లేడీస్ వెయిటింగ్ హాల్, పురుషుల వెయిటింగ్ హాల్, ఎగువ తరగతి వెయిటింగ్ హాల్, ఎగ్జిక్యూటివ్ లాంజ్, మొదటి అంతస్తులో కేఫ్టేరియా, రెస్టారెంట్, స్త్రీలు, పురుషుల కోసం విశ్రాంతి గదులు ఉంటాయి. స్టేషన్ ముఖద్వారానికి అత్యాధునిక లైటింగ్వ్యవస్థ ఏర్పాటు చేశారు.చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభానికి సిద్ధమైన నేపథ్యంలో.. రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చింది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లను నడిపేందుకు అనుమతి వచ్చింది. మరో 12 రైళ్లు ఈ స్టేషన్లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీన్ని ప్రారంభించిన తర్వాత ఇక్కడి నుంచి రైళ్లను నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సిద్ధం అవుతున్నారు.

**ఆ రైళ్లు ఇవే...** షాలిమార్ హైదరాబాద్ ఈస్ట్ కోస్టు ఎక్స్ప్రెస్, హైదరాబాద్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ హైదరాబాద్ ఎక్స్ప్రెస్, గోరఖ్ పూర్ సికింద్రాబాద్ గోరఖ్ పూర్ ఎక్స్ప్రెస్, ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ హైదరాబాద్ ఎక్స్ప్రెస్, హైదరాబాద్ షాలిమార్ ఈస్ట్ కోస్టు ఎక్స్ప్రెస్లు చర్లపల్లి నుంచి రాకపోకలు సాగించనున్నాయి.

**ఈ రైళ్లకు హాల్టింగ్...** విజయవాడ సికింద్రాబాద్ విజయవాడ శాతవాహన ఎక్స్ప్రెస్, గుంటూరు సికింద్రాబాద్ గుంటూరు ఎక్స్ప్రెస్, హైదరాబాద్ సిర్పూర్ కాగజ్ నగర్ హైదరాబాద్ ఎక్స్ప్రెస్, సికింద్రాబాద్ సిర్పూర్ కాగజ్ నగర్ సికింద్రాబాద్ భాగ్యనగర్ ఎక్స్ప్రెస్, సికింద్రాబాద్ సిర్పూర్ కాగజ్ నగర్ సికింద్రాబాద్ ఎక్స్ప్రెస్, గుంటూరు సికింద్రాబాద్ గుంటూరు గోల్కొండ ఎక్స్ప్రెస్లకు చర్లపల్లి హాల్టింగ్ ఇచ్చారు.

## మూసీ ప్రక్షాళనకు..

సచివాలయంలో తనను కలిసిన ఆ దేశపు రాయభారి రువెన్ అజర్ కు ఆయన ఈమేరకు కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఎంతో ఆసక్తి కనబర్చడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కృత్రిమ మేథ, సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, ఆ రంగాల్లో తెలంగాణాకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. డిఫెన్స్, వ్యవసాయం, నీటి వినియోగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరిశోధనలు, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాడునందించాలని మంత్రి చేసిన అభ్యర్థనకు రువెన్ అజర్ సానుకూలంగా స్పందించారు. 200 ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఏఐ, సైబర్ సెక్యూరిటీ, శిక్షణనిచ్చే వారికి అత్యాధునిక శిక్షణ (ట్రెయినింగ్ టు ట్రెయినర్స్) లో మద్ధతు ఇవ్వాలని ఆయన కోరారు.వ్యర్థ జలాల పునర్వినియోగ సాంకేతికలో తమకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు.రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసామని ఇజ్రాయెల్ దేశం ఏ పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా నైపుణ్యం కలిగిన మానవ వనరులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నూతన పరిజ్ఞానం, పరిశ్రమల ఏర్పాటులో సాయపడితే ఇక్కడి నుంచే ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని సూచించారు. డిఫెన్స్, ఏరో స్పేస్ లో స్టార్టప్ సంస్థలకు టెక్నాలజీ సమకూర్చి ముందుకు నడపాలని శ్రీధర్ బాబు కోరారు. మౌలిక వసతుల నిర్మాణంలో రెండు దేశాలు సహకరించుకోవాలన్న ఇజ్రాయెల్ రాయభారి ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబులు తమ దేశాన్ని సందర్శించాలని రాయబారి రువెన్ ఆహ్వానం పలికారు. భేటీలో ఇండో ఇజ్రాయెల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కెన్ ఉదయ కుమార్, డైరెక్టర్ డా. రాధాకృష్ణ, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ , సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఐటీ సలహాదారు సాయికృష్ణలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర విజన్ 2047పై..

మానవవనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయంలో సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్... అనే ప్రధాన సూత్రాలు, లక్ష్యాలను సీఎం ఇది వరకే వివరించారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపైనా స్పష్టంగా విజన్ డాక్యుమెంట్ లో పొందుపరిచారు. రాష్ట్రంతో పాటు జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి వరకు అభివృద్ధి కోసం విజన్ డాక్యుమెంట్ ను సిద్ధం చేస్తున్నారు. ఈ సమీక్షలో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, వివిధ శాఖల సెక్రటరీలు, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.

**మూసీ పునరుజ్జీవంపై బిగ్ అప్డేట్ వచ్చింది. అది ప్రభుత్వానికి బూస్టప్ ను ఇచ్చింది. విపక్షాల ఆందోళనలకు చెక్ పెట్టింది. ఒక మంచి పని చేపడితే ఆటంకాలన్నీ ఎలా తొలగిపోతాయో తాజాగా హైకోర్టు తీర్పుతో చాలా ప్రశ్నలకు జవాబులు వచ్చాయి. చాలా సమస్యలకు పరిష్కారం దొరికింది. ఇప్పుడు జస్ట్ వాటిని ఇంప్లిమెంట్ చేయడమే మిగిలింది. సుప్రీం మార్గదర్శకాల ప్రకారం నోటీసులు ఇవ్వడం, రివర్ బెడ్ లో ఆక్రమణలు తొలగించడం అనుకున్నట్లుగా మూసీ ప్రాజెక్ట్ చేయడం ఇక మిగిలింది ఇదే.**



# మూసీ బ్యూటిఫికేషన్ కు తొలగుతున్న అడ్డంకులు

**హైదరాబాద్, నవంబర్ 29:** మూసీపై ఇప్పటికే విపక్షాలు నోటికొచ్చిన అసత్యాలు ప్రచారం చేశారు. లూటిఫికేషన్ అని ఒకరు, నిర్మాణాలు ఎలా తొలగిస్తారని ఇంకొకరు.. మూసీ పునరుజ్జీవం జరగకుండా పోటీ పడ్డారు. నదీ పరివాహకంలో పర్యటనలు చేశారు. ఒకరోజు ఆలౌట్ పెట్టుకుని నిద్రలు కూడా చేశారు. అయితే వాటన్నిటికీ దిమ్మతిరిగి మైండ్ బ్లాంక్ అయ్యే తీర్పు హైకోర్టు నుంచి వచ్చింది. ఈ తీర్పు చాలా సమస్యలకు చెక్ పెట్టింది. ఇండ్లు కోల్పోతున్న వారికి పరిష్కారం మార్గం చూపించింది. అవును రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి నుంచి మూసీ పునరుజ్జీవంపై చాలా ఫోకస్డ్ గా ఉంటూ వస్తోంది. ఇందుకోసం లండన్ థేమ్స్, సౌత్ కొరియా సియోల్ లోని హాన్ రివర్ పరిశీలించి కూడా వచ్చారు. అలా చేస్తే మూసీకి మహర్దశ వస్తుందని భావించారు. దీనికి డీపీఆర్ రెడీ చేయిస్తున్నారు.ఇంతలోనే ఏదో జరిగిపోతోంది అనుకుని అటు బీఆర్ఎస్, ఇటు బీజేపీ రంగంలోకి దిగాయి. మూసీలో నిర్మాణాలు ఎలా తొలగిస్తారంటూ పోరాటాలకు దిగాయి. ఓవైపు నదికి మహర్దశ తీసుకొస్తామని ప్రభుత్వం అంటే.. అలా ఎలా చేస్తారు.. కమీషన్లే తింటారు.. పేదల సంగతేంటని ప్రశ్నించారు. దీంతో ఆ రెండు పార్టీలకు అభద్రతా భావం పట్టుకుందన్న విషయం ప్రజలకు అర్థమైంది. సో ఇప్పుడు ఇంకో అసలైన విషయం ఏంటంటే మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే అని తాజాగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో మ్యాటర్ అంతా పాలకు పాలు, నీళ్లకు నీళ్లు తేలిపోయింది. విపక్షాలు చేస్తున్న ఆందోళనలకు చెక్ పడినట్లయింది. హైకోర్టు ఏం తీర్పు ఇచ్చిందో ఓసారి చూద్దాం. మూసీ పరిధిలోని FTL, బఫర్జోన్లోని నిర్మాణాలు తొలగించేందుకు హైకోర్టు గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. చట్టవిరుద్ధంగా, అనధికారికంగా ఉన్న ఇండ్లను ఖాళీ చేయించడం, అలాగే మురుగునీరు, కలుషిత నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. ఇదే టైంలో సమగ్ర సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించి మూసీ పునరుజ్జీవంతో ఎవరి ఆస్తులైతే పోతున్నాయో వారికి ప్రభుత్వ విధానాల ప్రకారం సరైన ప్రాంతంలో వసతి కల్పించాలని చెప్పింది. ఆక్రమణలో ఉన్న పట్టాభూములు, శిఖం భూములైతే వారికి సమాచారం ఇవ్వడం లేదా ఆ భూయజమానులకి నోటీసులు జారీచేసి చట్టం ప్రకారం తగిన పరిహారం చెల్లించడం ద్వారా సేకరించాలని అధికారులను ఆదేశించింది. మూసీ పునరుజ్జీవంలో భాగంగా నివాసాలు ఖాళీ చేయించడం, కూల్చివేతలను సవాల్ చేస్తూ దాఖలైన 46 పిటిషన్లపై జస్టిస్ సీవీ భాస్కర్రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టి తీర్పు వెలువరించారు. ఒకే అంశానికి సంబంధించిన పిటిషన్లు కావడంతో అన్నింటినీ పరిష్కరిస్తూ నివాసాలను ఖాళీ చేయించేందుకు, ఆక్రమణలను తొలగించేందుకు అధికారులు అనుసరించాల్సిన చర్యలపై కీలక మార్గదర్శకాలు జారీచేసింది హైకోర్టు.సో మూసీ చుట్టూ నెలకొన్న ప్రతిష్టంభనకు చెక్ పడినట్లయింది. ఇప్పటి వరకు ప్రభుత్వం మూసీ రివర్ బెడ్ లో ఉన్న నిర్మాణాలకు RBX అని మార్కింగ్ చేసింది. దీంతో ఒక్కసారిగా అలజడి రేగింది. నిజానికి వాళ్లను ఖాళీ చేయించేందుకు టైమ్ ఇచ్చారు. మూసీ నదీ FTL, బఫర్ జోన్ వదిలేయండి.. నదీ గర్భంలోనే ఉన్న వాళ్ల పరిస్థితి దారుణంగా ఉంది. టెంపరరీగా

**అమలులోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే, ఈ నగరాలు 15, 20%నీటి ఆదాను నివేదించాయి, దానితో పాటు ఆదాయ పునరుద్ధరణలో 25% మెరుగుపడింది. పట్టణ నీటి నిర్వహణలో పునరావృతమయ్యే సమస్య అయిన రెవెన్యూయేతర నీటిలో 35%నుంచి 15%కి తగ్గడం మరింత విశేషమైనది. దక్షిణ ఢిల్లీలోని ఒక పైలట్ ప్రాజెక్ట్ 3,000 గృహాలను కవర్ చేస్తుంది, ఈ చొరవ నీటి వినియోగంలో 18%తగ్గింపు, బిల్లుల సేకరణలో 32%మెరుగుదలని సాధించిందని బలమైన ఆధారాలు వున్నాయి. బహుశా చాలా స్పష్టంగా చెప్పాలంటే, రోజువారీ నీటి పొదుపు దాదాపు 500,000 లీటర్లకు చేరుకుంది. కస్టమర్ ఫిర్యాదులు 90%తగ్గాయి.నీటి భద్రతకు మార్గం, సవాలుగా ఉన్నప్పటికీ, సానుకూల మార్పు కోసం అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది.**



అక్కడ ఉంటున్నా.. వరదల సమస్య, దోమల సమస్య, కలుషిత నీటితో అనారోగ్య సమస్యలు ఇవన్నీ వారికి సవాళ్లుగా మారాయి. ఓవైపు ప్రజల ఆరోగ్యం, ఇంకోవైపు మూసీ పునరుజ్జీవం ఈ రెండింటినీ ప్రభుత్వం సవాల్ గా తీసుకుంది. ఇంకా FTL, బఫర్ జోన్ దాకా రాలేదు. అంతలోనే కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే వాటన్నిటికీ పరిష్కారం చూపుతూ హైకోర్టు కీలక మార్గదర్శకాలు రిలీజ్ చేసింది.మూసీ బఫర్జోన్, ఎఫ్టీఎల్, రివర్బెడ్ జోన్లలోని నిర్మాణాలను తొలగించే సమయంలో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గ దర్శకాలను కచ్చితంగా అమలు చేయాలన్నది హైకోర్టు. అలాగే వీటిని నిర్దిష్ట గడువులోగా తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నది. 2012 బిల్డింగ్ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని చెప్పింది. నిబంధనలకు విరుద్ధంగా మూసీ నదిలో నిర్మాణా లుంటే చట్టప్రకారం తొలగించడం, అలాగే మురునీరు మూసీలో కలవకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చింది. మరో ముఖ్యమైన విషయం.. FTL, బఫర్ జోన్లను అధికారులు గుర్తించేందుకు నిర్వహించే సర్వేకు అందరూ సహకరించాలని, అదే సమయంలో నీటి పారుదల, రెవెన్యూ, హైడ్రా, మున్సిపల్ శాఖలకు పోలీసులు సెక్యూరిటీ కల్పించాలన్నది. అంతే కాదు నదులు, నీటి వనరులు, సరస్సులు, చెరువులను ఆక్రమించుకున్న వారిపై ఇరిగేషన్ చట్టం, వాల్టా చట్టం కింద క్రిమినల్ చర్యలు చేపట్టాలని కూడా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.సుప్రీం గత మార్గదర్శకాల ప్రకారగం సహజ కొండ ప్రాంతాలు, నదులు, రివర్ బెడ్లను ఇండ్ల కోసం కేటాయింపులు జరపరాదన్నది. ఆ ప్రకారమే చెరువుల రక్షణకి జీవో 99 ద్వారా తెలంగాణ ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసిందని హైకోర్టు పిటిషన్ విచారణ సందర్భంగా తెలిపింది. తెలంగాణ ఇరిగేషన్ చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రత్యేక అధికారిని నియమించుకునే అధికారం కూడా ప్రభుత్వానికి ఉందని హైకోర్టు గుర్తు చేసింది. చెరువులు, నదులు సమాజానికి చెందిన ఆస్తులని, వాటిని ట్రస్టీలుగా అధికారులు నిర్వహిస్తారన్నది హైకోర్టు. అన్నిటికంటే హైకోర్టు పాయింట్ అవుట్ చేసిన ముఖ్యమైన విషయం ఏంటంటే.. చెరువుల్లో ఇళ్ల పట్టాల కేటాయింపు జరిపినా వాటికి చట్టబద్ధతలేదన్నది. ఆ భూముల్లో ప్రభుత్వం ఎవరికైనా ఇళ్ల నిర్మాణం కోసం స్థలం కేటాయించినా.. ఇళ్లపట్టాలు స్వీకరించిన వారికి, సేల్ డీడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి కూడా ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు సంక్రమించవని క్లారిఫికేషన్ ఇచ్చింది. సో ఫైనల్ గా హైకోర్టు ధర్మాసనం చెప్పిందేంటంటే.. మూసీ పునరుద్ధరణకు, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాలను తప్పుబట్టలేమని. సో ఈ విషయాన్ని విపక్షాలకు డైజెస్ట్ చేసుకుంటాయా? మూసీ పునరుజ్జీవం అనగానే సహజంగానే భారీ అడ్డంకులు వస్తాయని ప్రభుత్వానికి తెలుసు. అయితే వాటికి ఒక్కొక్కటిగా పరిష్కారం దొరుకుతుందన్న పాజిటివ్ వేవ్ తోనే ఉంది. ఉద్దేశం మంచిదైతే ఆటంకాలన్నీ వాటంతట అవే తొలగిపోతాయి కదా. ఇప్పుడు మూసీ విషయంలో మంచి సంకల్పం తీసుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కూడా అడ్డంకులు వాటంతట అవే తొలగిపోతున్నాయి. ఏ నిర్ణయం తీసుకోవాలనుకున్నా వేయి సార్లు ఆలోచిస్తా.. అలా ఆలోచించే మూసీ పునరుజ్జీవంపై నిర్ణయం తీసుకున్నానన్నది సీఎం రేవంత్ మాట.

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును ప్రైవేటుపబ్లిక్ పార్ట్నర్షిప్ లో చేపట్టాలని అనుకుంటోంది. ఒకవేళ ప్రైవేట్ సంస్థలు ముందుకు రాకుంటే వివిధ ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకుని మూసీ ప్రాజెక్టును ప్రభుత్వమే చేపట్టే ఆలోచన కూడా ఉందంటున్నారు.నిజానికి పైసా ఖర్చు లేకుండా ప్రైవేట్ భాగస్వామ్యంతో పనిచేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ రెడీ చేస్తోంది. ప్రపంచంలోనే పేరొందిన 5 సంస్థలను కలిపి కన్సార్టియంగా మార్చి మూసీ ప్రాజెక్టు డీపీఆర్ తయారు చేయిస్తున్నారు. మూసీ రివర్ బెడ్ ఆర్థికంగా ఎలా ఉపయోగపడుతుందనే కోణంలో, అన్ని సాధ్యాసాధ్యాలకు సంబంధించిన అంశాలతో 18 నెలల్లో ఈ డీపీఆర్ రాబోతోంది. ప్రభుత్వ, పీపీపీ, హైబ్రిడ్.. ఈ మూడు పద్ధతుల్లో డీపీఆర్ రెడీ చేయిస్తున్నారు. దీని ఆధారంగా ప్రపంచంలోనే మేలైన మోడల్ను ఎంచుకుని మూసీ పునరుజ్జీవ పనులకు శ్రీకారం చుట్టాలన్నది సీఎం ఆలోచన.మూసీ పునరుజ్జీవ పథకాన్ని ఫేజ్ 1లో నార్సింగి నుంచి బాపూఘాట్ వరకు 21 కిలోమీటర్ల పొడవున చేపట్టనున్నారు. ఫేజ్ 2 నాగోల్ నుంచి బాచారం వరకు ఉంటుంది. మొదటి దశ చేపట్టే ప్రాంతంలో మూసీ వెంట గోల్కొండ, గండిపేట, రాజేంద్రనగర్ మండలాల్లో రక్షణ శాఖకు చెందిన 900 ఎకరాల భూమి ఉంది. బాపూఘాట్ వద్ద నది మధ్యలో ప్రపంచంలోనే అతి పెద్దదైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ఇందుకోసం ఆ భూమి ఇవ్వాలని పలుసార్లు రాజ్ నాథ్ సింగ్ కు సీఎం సహా మంత్రులు నివేదించారు. అటు టిప్పుఖాన్ వంతెన సమీపంలో ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసి తారామతి బారాదరి తరహాలో ఓ కల్చరల్ సెంటర్ ఏర్పాటుకు ప్రణాళికలు రెడీ చేశారు. మూసీ ఫేజ్ 2 ప్రాజెక్టును నాగోల్ తట్టిఅన్నారం నుంచి బాచారం వరకు 10 కిలోమీటర్ల పొడవున చేపట్టాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అక్కడ నదీగర్భంలో ఎలాంటి ఆక్రమణలు లేకపోవడంతో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టవచ్చని తేల్చారు. ఈ ప్రాంతంలో 500 ఎకరాల వరకు భూమి అందుబాటులో ఉంది.బాపూఘాట్ నుంచి నాగోల్ వరకు సుమారు 21 కిలోమీటర్లలో బఫర్ జోన్లో దాదాపు 10 వేల వరకు నిర్మాణాలున్నాయి. వారికి భూసేకరణ చట్టం ప్రకారం పునరావాసం, పరిహారం ఇవ్వాలంటే ప్రభుత్వానికి 15 వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతాయి. అయితే తాజాగా హైకోర్టు కూడా వారికి పరిష్కారం చూపాలని మార్గదర్శకాలు ఇచ్చింది. ప్రభుత్వ గత నిర్ణయం ప్రకారం మూసీ నది రెండు వైపులా 50 మీటర్ల వరకు బఫర్ జోన్ కింద నిర్మాణాలు తొలగించాలనుకుంటోంది. నిజానికి రివర్ బెడ్ లో ఇండ్లకు మార్కింగ్ చేసినప్పుడు చాలా మందిని ప్రభుత్వమే దగ్గరుండి తరలించింది. వాహనాల్లో సామాన్లు ఎక్కించి, డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించడంతో వారి కళ్లల్లో ఆనందం అంతా ఇంతా కాదు.మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టే ప్రైవేట్ సంస్థలకు పరివాహకంలో సేకరించే భూములను కొన్నేళ్ల పాటు లీజుకు అప్పగించడం ద్వారా ప్రభుత్వంపై ఎలాంటి భారం పడబోదనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అందుకే పునరావాసానికి సంబంధించి మినహా మిగిలిన భారమంతా ప్రైవేటు సంస్థలే భరించే ప్రణాళికనూ సీరియస్ గా టేకప్ చేస్తున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే మూసీ మురిసిపోవడం ఖాయమే.

## కాకినాడ పోర్టులో పవన్ తనిఖీలు

ఎదురుగా షిప్ లో చిన్న చిన్న షిప్ నుంచి సరుకులు దింపుతూ ఎగుమతి చేస్తున్నారని పేర్కొన్నారు. పోర్టులో ఎగుమతి ఎలా జరుగుతుంది, ఎవరు చేస్తున్నారని అడిగితే తమకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఉందని చెప్పడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నారు.ఏపీకి 975 కిలోమీటర్ల తీరం కలిగి ఉంది. తీర ప్రాంతం మనకు ఎంత బలమో, అంత బలహీనత. గతంలో విశాఖపట్నానికి ఘాజీ అనే పాకిస్తాన్ సబ్ మెరైన్ రావడానికి నిదర్శనం. విదేశాల నుంచి ఆర్డీఎక్స్ దిగుమతి చేసుకోవచ్చు. గ్యాస్ నిక్షేపాల లాంటి సంస్థలు ఉన్నాయి.

వంద కిలోల ఆర్డీఎక్స్ తీసుకొచ్చినా చూసే నాథుడే లేడు. ఇది కేవలం బియ్యానికి సంబంధించిన విషయం కాదు. పాకిస్తాన్ ఉగ్రవాది కసబ్ లాంటి వాళ్లు కరాచీ నుంచి ఎలా వచ్చారు. మనకు తూర్పు తీరంలో సముద్రమార్గంలో రక్షణ లేదు. ఎస్పీకి మొదటినుంచీ చెబుతున్నా. వారి నుంచి మాకు కనీసం రిపోర్టు రాలేదు. కలెక్టర్, కొండబాబు, సివిల్ సప్లైస్ చైర్మన్ సుధీర్ లాంటి వారు ఎంతో కొంత బియ్యాన్ని పట్టుకుని ఉక్కుపాదం మోపుతున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్స్టెల్లా అనే షిప్లో టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని అధికారులు సీజ్ చేశారని, దీని మీద చర్యలు తీసుకోవాలని చూస్తే ఇది పెద్ద నెట్వర్క్ అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈరోజు తనకు షెడ్యూల్ లేకున్నా, ఢిల్లీ నుంచి వచ్చాక కాకినాడ పోర్టుకు తాను వస్తానని తెలియగానే రావొద్దు సార్ వేలాది జీవితాలు దీని మీద ఆధారపడి ఉన్నాయని ఫోన్లు, మెస్సేజ్లు వచ్చాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. డిప్యూటీ సీఎం అయిన తనకే కాకినాడ పోర్టులో స్టెల్లా అనే ఓడను పరిశీలించేందుకు అధికారులు సహకరించడం లేదని సంచలన విషయాలు చెప్పారు.

నాదెండ్ల మనోహర్ దీనిపై పోరాటం చేస్తే విషయం వెలుగులోకి వచ్చినా, చర్యలు తీసుకోవడానికి వీలు కావడం లేదంటే.. ఇది చాలా పెద్ద నెట్వర్క్ అన్నారు.ఏపీ నుంచి విదేశాలకు కాకినాడ పోర్టు ద్వారా అక్రమంగా టన్నుల కొద్దీ బియ్యం తరలించడాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం నాడు కాకినాడ పోర్టుకు వెళ్లి తనిఖీలు చేపట్టి.. అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న సీజ్ చేసిన బియ్యాన్ని పరిశీలించారు. కాకినాడ పోర్టులో సీజ్ చేసిన టన్నుల కొద్ది బియ్యాన్ని పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న తరువాత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు.2019 నుంచి 2024 మధ్య కాలంలో అక్రమంగా బియ్యం తరలించారని ఆరోపించారు.


నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ఆరోజు డ్రోన్ విజువల్స్ తీసి ప్రపంచానికి తెలిసేలా చేశాం. ఇప్పుడు కాకినాడ పోర్టుకు 1000 నుంచి 1100 లారీల బియ్యం వస్తుంది. ఇక్కడి నుంచి ప్రపంచానికి బియ్యం సరఫరా అవుతుంది. కానీ కాకినాడ పోర్టుకు కేవలం 16 మంది సెక్యూరిటీ ఉన్నారు. నాదెండ్ల మనోహర్ బియ్యం పట్టుకుని కేసులు పెట్టించి సీరియస్ అయితే అధికారులు స్పందిస్తున్నారు. తూర్పు తీరంలో దేశ భద్రతకు ముప్పు పొంచి ఉందని, వందల కిలోల ఆర్డీఎక్స్ మన దేశంలోకి తీసుకువచ్చినా పట్టించుకునే నాథుడు లేడన్నారు. భద్రత పెంచాల్సిన అవసరం ఉందని, ప్రధాని మోదీతో ఈ విషయంపై ఏపీ ప్రభుత్వం మాట్లాడుతుందని పవన్ కళ్యాణ్.

# మేడిపల్లిలో మాయాబజార్



✍ జయభేరి, మేడిపల్లి :

మేడిపల్లి సర్వే నెంబర్ 62/1లో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2023లో లబ్ధిదారులను గుర్తించి ఇంటి స్థలాల పట్టాలను సైతం మంత్రి, జిల్లా కలెక్టర్, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ సమక్షంలో నిరుపేదల ఇండ్ల పట్టాలను అందరి సమక్షంలో అందజేయడం జరిగింది. కానీ ఆ తర్వాత మొదలైంది అసలు ఘట్టం నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల పట్టాలను బండారి యాదగిరి, అతని మూటా సభ్యులు ఇండ్ల స్థలాల లబ్ధిదారులను మభ్యపెట్టి భయపెట్టి నల్ల కలెక్షన్ పేరుతో ఇండ్ల పట్టాలను మళ్ళీ ఇస్తామని గుంజుకొని ఇప్పటివరకు ఇండ్ల లబ్ధిదారులను పట్టాలను ఇప్పటికీ ఇవ్వకుండా భయభ్రాంతులను గురి చేస్తూ దిక్కున్న చోట చెప్పుకో అంటూ హెచ్చరిస్తున్నారనే అనేక దిగ్భ్రాంతి కలిగే అనేక విషయాలను వెలుగులోకి వస్తున్నాయి. బాధితులను కదిలిస్తే వారి రోదన అరణ్య రోదనే! ఎవరికి చెప్పుకోవాలో తెలవక! ఎవర్ని నమ్మాలో చెప్పుకోక ఆవేదన పడుతున్నారు! కొంతమందికి ఇప్పటికే ఇంటి స్థలం పట్టాలు ఉన్నాగాని , భయపెట్టి ఇంట్లోని సామాన్లను బయట పడేసి కాలనీ నుండి వెళ్ళగొట్టారు. మిగతా ఉన్న కొంతమందిని కూడా రాత్రిపూట రౌడీలు, గుండాలతో, గంజాయి బ్యాచ్ తో, తాగుబోతులతో మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ నిత్యం బండారి యాదగిరి భయపెడుతూ ప్రభుత్వం ఇచ్చిన నిరుపేదల ఇండ్ల స్థలాలను అమ్ముతూ కొంతమంది రాజకీయ నాయకుల అండతో బాపూజీ నగర్ లో మాఫియాను నడిపిస్తున్నడు. ఈ బాపూజీ నగర్ లో గత ప్రభుత్వం 2023లో అందరితోపాటు కొంతమంది నిరుపేద బంజారాలైన, 1.గుగులోతు వసంత, 2.మూడవత్ పద్మ, 3.ఇస్లావత్ సౌందర్య, 4.కేతావత్ పాతి భాయి, 5.ఆంగోత్ బద్రి లకు కూడా ఇచ్చింది అమాయకులను బంజార గిరిజనులను భయపెట్టిచ్చి మాయ మాటలు చెప్పి ఇంటి పట్టాలను గుంజుకోవడంతో అసలు విషయాలు ఎలుగులోకి వస్తున్నాయి. ఇక వారి మాటల్లోనే విందాం 90 పట్టాలలో దాదాపు 80మంది పట్టాలను ఇప్పటికే భయపెట్టి గుంజుకుని ఆక్రమించుకొని అమ్ముతున్నారని ఈ బాపూజీ నగర్ లో బండారి యాదగిరి అతను బహిరంగంగానే ఫామ్ హౌస్ కట్టుకొని ప్రభుత్వ ఇంటి స్థలాలను ఆక్రమించుకొని కొంతమంది రాజకీయ నాయకుల ప్రోద్బలంతో చెలరేగుతూ సెటిల్మెంట్ చేస్తూ అసలు లబ్ధిదారులు ఈ బాపూజీ నగర్ లో లేకుండా సామ, దాన, బేద, దండో పాయలను ఉపయోగించి లొంగదీయడం, లేకపోతే భయభ్రాంతులను గురి చేస్తున్నాడని బాధపడుతూ చెప్పారు. స్థానిక రాజకీయ నాయకుడి దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదని, బంజారా గిరిజన కార్పొరేటర్ అయి ఉండి కూడా మీ పట్టాలు చెల్లవని, మీరు ఇచ్చిన పట్టాలు ఎప్పుడో చించేశామని, మీ ఇంటి స్థలాల పట్టాలు నేనే కార్పొరేటర్ గా ఉండి ఇప్పించాను కాబట్టి సర్వ అధికారాలు నాకే ఉంటాయి కావున నేను చెప్పినట్టు వినాలి లేకపోతే దిక్కు ఉన్నచోట చెప్పుకో అన్నట్టు ఆయన కూడా పలుమార్లు మమ్మల్ని హెచ్చరించడం జరిగింది దాంతో ప్రాణం భయంతో బిక్కుబిక్కు బతుకుతున్నామని ఇప్పుడు ఏం జరుగుతుందో తెలవక ఎప్పుడు ఎవరు దాడి చేస్తారో తెలవక ఇంటి సామాన్లు ఎప్పుడు బయట పడేస్తారో అంటూ బంజారా మహిళలు సామాజిక కార్యకర్త, రెండో వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, PMC మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్ గారిని ఆశ్రయించారు. శ్రీలత బద్రు నాయక్ తన బృందంతో కలిసి బాపూజీ నగర్ లోని ఇండ్ల పట్టాల బాధితుల దగ్గరికి వెళ్లి వాస్తవాలు తెలుసుకోవడానికి వెళ్లారు. ఈ సందర్భంగా బంజారా మహిళలు కన్నీరు మున్నీరుతో తమ సమస్యలను ప్రభుత్వం ఇచ్చిన తమ ఇండ్ల పట్టాలను గుంజుకొని బండారి యాదగిరి భయపెట్టిస్తున్న పెట్టిస్తున్న వైనాన్ని ఏడ్చుకుంటూ తెలియజేశారు దాంతో శ్రీలత బద్రు నాయక్ వారి సమస్యలను తెలుసుకొని ఎట్టి పరిస్థితిలోనూ కబ్జాలకు తావివ్వకుండా గత ప్రభుత్వం పట్టాలు ఎవరికిచ్చిందో ఆ ఇంటి స్థలం వారికి చెందుతుందని భయపడవద్దని కబ్జాదారుల కుట్రలు ఇక కుదరవని రాత్రిపూట మహిళలపై, గిరిజనులపై, నిరుపేదలు పై తాగి వచ్చి ఇకమీదట ఎవరైనా దౌర్జన్యం చేయడానికి వస్తే తనకు కబురు పంపమని ఎల్లవేళలా మీకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలను, కబ్జాలను, ప్రోత్సహించదని ఈ విషయాలను జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి, జిల్లా కలెక్టర్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జంగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, PMC కార్పొరేషన్ లోని కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి బలవంతంగా పట్టాలు గుంజు కున్న కబ్జాదారులకు శిక్ష పడే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీలత బద్రునాయక్ పేర్కొన్నారు. బండారి యాదగిరి వెనుక ఉన్న రాజకీయ నాయకులు, ముఠా నాయకుల పేర్లు కూడా బయటపెడతామని ఈ సందర్భంగా వారిని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు ధరావత్ భాషా నాయక్, గూగులత్ శ్రీను నాయక్, బికోజి నాయక్, భిక్షు నాయక్, లకావత్ రవి నాయక్, సురేష్ నాయక్, నిర్మల భాయి, స్వరూప భాయి మొదలు అనేకమంది నాయకులు పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మలుపు తిప్పిన దీక్షా దివస్

✍ జయభేరి, ఉప్పల్ :

తెలంగాణ స్వరాష్ట్ర సాధన సమరంలో అపూర్వమైన ఘట్టం రాష్ట్ర సాధనలో మలుపు తిప్పిన దీక్షా దివస్ ఆమరణ నిరాహార దీక్ష పూర్తయి 15 సంవత్సరాలు నిండిన సందర్భంగా మేడ్చల్ జిల్లా గండి మైసమ్మ కుత్బుల్లాపూర్ లో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమానికి జెండా ఊపి పార్టీ శ్రేణులతో బయలుదేరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో BRS పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్, గీత ప్రవీణ్ ముదిరాజ్, BRS పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి, గొల్లురి అంజయ్య వివిధ డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



✍ జయభేరి, మేడిపల్లి :

పీర్జాదిగూడ నగరపాలక సంస్థ డివిజన్లు 4, 9, 19, 21, 26 లోని రూ. 2 కోట్ల 25 లక్షల నిధులతో డ్రైనేజీ, సిసి రోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం కార్యక్రమాలు మేయర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కమీషనర్ జి.రఘు, డీఈ.సాయినాథ్ గౌడ్, కార్పొరేటర్లు బచ్చరాజు, పిట్టల మల్లేష్, మద్ది యుగేందర్ రెడ్డి, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, అలువాల సరిత దేవేందర్ గౌడ్, యాసారం మహేశ్వరి మహేష్, సుభాష్ నాయక్, ఈశ్వర్ రెడ్డి, బొడిగే కృష్ణ గౌడ్, మాడుగుల చంద్రారెడ్డి సత్యనారాయణ, తుంకుట్ల శ్రీధర్ రెడ్డి, బుచ్చి యాదవ్, బండారి రవీందర్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, కౌడె పోచయ్య, భీంరెడ్డి నవీన్ రెడ్డి, ఎంపల్ల అనంతరెడ్డి, కోఅప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, ఇర్ఫాన్, బొడిగే రాందాస్ గౌడ్, సీనియర్ నాయకులు దర్గదయాకర్ రెడ్డి, చెరకు పెంటయ్యగౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు, టెంపుల్ చైర్మన్, బిసి సెల్ లీడర్స్, కాంగ్రెస్ మహిళ నాయకురాలు, డివిజన్ల సీనియర్ నాయకులు, డివిజన్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతున్నాం

- చందుపట్ల రాజిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్

✍ జయభేరి, పరకాల, నవంబర్ 29:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు పండగసందర్భంగా శుక్రవారం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతుల శ్రేయస్సు కొరకు పనిచేస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అన్నిటినీ అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500/ చొప్పున బోనస్ ను రైతుల ఖాతాలో జమచేసిందని తెలిపారు. ఇదివరకే రైతు రుణమాఫీ చేశామని, ఇంకా వివిధ కారణాలతో రుణమాఫీ కాకుండా మిగిలిన 4 లక్షల మంది అర్హులైన రైతులను ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిందని వారికి కూడా త్వరలో రుణమాఫీ చేస్తుందని తెలిపారు. అలాగే రైతు పంటకు పెట్టుబడి సాయంగా రైతుభరోసాను కూడా ఈ సంక్రాంతి పండుగ వరకు రైతుల ఖాతాల్లో జమచేస్తారని తెలిపారు. ఇవన్నీ రైతుల సంక్షేమం కోసం చేసినవే అని ఇంకా ముందు ముందు రైతుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 28 నుండి 30 వరకు రైతు పండగ అనే కార్యక్రమం చేపట్టిందని 30న మహబూబ్ నగర్ లో భారీ రైతు బహిరంగ సభ ఉందని తెలియజేశారు. ప్రభుత్వం పట్ల రైతులు సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వ నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఈ సందర్భంగాసీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు కి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి మా తరపున, రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి

✍ జయభేరి, నిజామాబాద్:

నిజామాబాదు జిల్లా ఇందల్వాయి మండలం నల్లవెల్లి లో 22 కోట్ల రూపాయలు నిధులతో నిర్మిస్తున్న రోడ్డు పనులకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేసారు. నాలుగు కోట్లతో నల్లవెల్లి టూ మంగ్యానాయక్ తండా రోడ్, 18 కోట్లతో నల్లవెల్లి టూ గౌరారం రోడ్డు లకు స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డి తో కలిసి రోడ్డు పనులకి మంత్రి శంకుస్థాపన చేసారు.

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్
- ఓరుగల్లు వాసులకు మరో విభజన హామీని నెరవేర్చిన కేంద్ర ప్రభుత్వం

హన్మకొండ, నవంబర్ 29:




హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 45 వ డివిజన్ పరిధిలోని అయోధ్య పురంలో కేంద్ర ప్రభుత్వం నిర్మించబోయే రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని పరిశీలించి, అనంతరం మడికొండ చౌరస్తాలో గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ప్రకటించడం చాలా సంతోషంగా ఉందని , ప్రస్తుతం నిర్మిస్తున్న రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్ ను అప్ గ్రేడ్ చేసి కోచ్ ఫ్యాక్టరీ గా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేయడం వల్ల వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఇప్పటికే గిరిజన వర్సిటీ ఏర్పాటు చేసిన కేంద్రం ప్రభుత్వం తాజాగా కోచ్ ఫ్యాక్టరీ ని కూడా మంజూరు చేయటం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు , మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, తక్కల్లపల్లి రాజేశ్వరరావు , మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్, జలగం రంజిత్ , కరుణాకర్, వెంకట్రావు , గడ్డం మహేందర్ , పిట్టల రమేష్, దువ్వ నవీన్ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## బృహత్ పల్లె ప్రకృతి వనం పరిశీలించిన చైర్మెన్

✍ జయభేరి, ఘట్కేసర్ :

పోచారం మున్సిపల్ పరిధిలోని కచవాని సింగారంలో బృహత్ పల్లె ప్రకృతి వనం, పల్లె ప్రకృతి వనలను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి. శుక్రవారం పోచారం మున్సిపల్ పరిధిలోని కచవాని సింగారంలో బృహత్ పల్లె ప్రకృతి వనం, పల్లె ప్రకృతి వనలను కమీషనర్ వీరా రెడ్డితో కలిసి పరిశీలించరు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మాట్లాడుతూ.. చెట్లకు నీరు సమయానికి పెట్టాలని శానిటేషన్ కుడా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో హరిత హారం ఇంచార్జ్ శ్రీనివాస్, బిల్ కలెక్టర్లు సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై ద్రుష్టి పెట్టాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు

✍ జయభేరి, హన్మకొండ, నవంబర్ 29:



వెలికి తీసేందుకు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు



శుక్రవారం హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని తేజస్వి హై స్కూల్ లో జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని దోహదపడతాయని తెలిపారు. వీటి ద్వారా విద్యార్థుల్లో సైన్సుపై ఆసక్తి పెరుగుతుందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచ స్థాయిలో దేశాల మధ్యన ఆర్థికపరమైన పోటీ కన్నా, శాస్త్ర పోటీ ఎక్కువగా ఉందని, ప్రతి దేశంలో మానవ వనరుల మీద దేశ ఆర్థిక పరిస్థితి ఆధారపడి ఉందని తెలిపారు. విద్యార్థి దశలోనే యువత లక్ష్యం ఏర్పరచుకుని దాని సాధన కోసం కృషి చేస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని, నూతన ఆవిష్కరణలపై యువత దృష్టి పెట్టాలని అన్నారు.

## హాస్టల్లలో విద్యార్థినిల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కేవిపిఎస్ నాయకురాలు శీలం జ్యోత్న



✍ జయభేరి, హన్మకొండ, నవంబర్ 29:

శుక్రవారం 49వ డివిజన్ నాగేంద్ర నగర్లో స్థానిక కెవిపిఎస్ మహిళా నాయకురాళ్ల ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ యొక్క సమావేశానికి గుడిమల్ల విజయ అధ్యక్షత వహించగా జిల్లా కెవిపిఎస్ నాయకురాలు శీలం జోష్ణ మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనేకసార్లు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా హాస్టల్లలో విద్యార్థిని సమస్యలు తెలుసుకోవడం కోసం బృందాలుగా ఏర్పడి సర్వేలు చేసి, పత్రిక రూపకంగా ప్రకటన రూపకంగా రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా యంత్రాంగానికి హాస్టల్ విద్యార్థుల స్థానిక సమస్యలపై, భోజనఒ, సరియైన శుభ్రత లేని సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. అయినా కూడా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సమస్యలపై దృష్టి పెట్టకుండా విద్యార్థులు తినే తిండి నుంచి మొదలుకొని అన్ని రకాలుగా కాంట్రాక్ట్రీకరణ పద్ధతిని కొనసాగించడం వల్ల నాణ్యత లేని కూరగాయలు, నాణ్యతలేని భోజనం, నాణ్యతలేని నిత్యవసర సరుకులు అలాగే బాత్రూమ్ క్లీనర్స్ లాంటివి సరిగ్గా లేకపోవడం వలన పిల్లలు అనారోగ్య పాలు కావడంతోపాటు ఫుడ్ పాయిజన్ అనేది ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి హాస్టల్లో ఏదో రకమైన అస్వస్థతకు గురికావలసిన అవసరం ఏర్పడింది. అధికారులు ప్రభుత్వ వైఫల్యాలు పర్యవేక్షణ సరిగా లేకపోవడం వలన ఈ రోజు ముగ్గురు పిల్లలు చనిపోవడం అధికారులదే బాధ్యత అని అన్నారు. ఈ యొక్క సమావేశంలో కెవిపిఎస్ మహిళా జిల్లా నాయకురాలు జ్యోతి, సుకర్ణ, సునీత, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ది దీక్ష దివాస్ కాదు దొంగ దీక్ష

■ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**జయభేరి, పరకాల, నవంబర్ 29:**

పరకాల నియోజకవర్గంలో శుక్రవారం సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకులు సెంటిమెంట్ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. నిరాహార దీక్ష పేరుతో ఫ్లూయిడ్స్ దీక్ష చేసి అద్భుతంగా నటించి ప్రజలను మోసం చేసిన దొంగ కెసిఆర్ అని తెలిపారు. దొంగ దీక్షతో ఉద్యేగాలను రెచ్చగొట్టి యువతను బలిదానాల వైపు నడిపిన దుర్దినమని, ఆత్మబలి దానాలు చేసిన బిడ్డలకు కనీస గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు.

## రేపటి విద్యాసంస్థల బందును విజయవంతం చేయండి



**జయభేరి, పరకాల, నవంబర్ 29:**

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా మండల్ ఎల్కతుర్తి ప్రభుత్వ హైస్కూల్లో, దామెర గ్రామంలో బందు రేపటి విద్యా సంస్థల బందును విజయవంతం చేయాలని విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా?విద్యాకమిషన్ ఎక్కడ. విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలనా విద్యావ్యవస్థపై సమీక్షా ఏది? గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి. సెప్టెంబర్ 30న జరిగే ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేద్దాం. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కార్యదర్శి బంధుగుల సామెల్ రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ ఆలయ హుండి లెక్కింపు

**జయభేరి, జగదేవ్పూర్, నవంబర్ 29 :**

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయ హూండీని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. భక్తులు వివిధ కానుకల రూపంలో అమ్మ వారి హూండీలో డబ్బులు వేసి ముడుపులు చెల్లించుకున్నారు. అమ్మవారికి 130 రోజులకు గాను రూ.8.33,393 హూండీ ద్వారా ఆదాయం వచ్చినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఈవో రవి కుమార్, దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ రంగా రావు తెలిపారు. అమ్మవారికి కానుకలు రూపంలో వచ్చిన ఆదాయంను ఆలయ ఖాతాలో జమ చెయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజీత రమేశ్, డైరెక్టర్ లు చెక్కల నరేశ్, ఆగమల్లు, కోట ఆశయ్య, ఆలయ సిబ్బంది మహేందర్ రెడ్డి, కన కయ్య, పూజారులు మల్లయ్య, లక్ష్మణ్, కొండయ్య, తిరుపతి, గోవర్ధన్ ఉన్నారు.

## టెక్నాలజీతో ఫోన్ దొంగలకు చెక్




**జయభేరి, కరీంనగర్, నవంబర్ 29:**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఏడాదిలో 1206 మొబైల్ ఫోన్ లను దొరకబట్టి బాధితులకు అప్పగించారు,విధానం ఉపయోగించి పోయిన, చోరీకి గురైన ఫోన్ల అచూకీ కనిపెట్టేశారు. ఇలా భారీ సంఖ్యలో ఫోన్లను స్వాధీనం చేసుకుని అసలు యజమానులకు అప్పగిస్తున్నారు.మీ మొబైల్ ఫోన్ పోయిందా.. లేకుంటే ఎవరైనా కొట్టేశారు.. ఏమాత్రం చింతించకండి. సమీపంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్ళి ఫిర్యాదు చేస్తే చాలు..విధానం ఉపయోగించిపోయిన ఫోన్ దొరకబట్టి ఇచ్చేస్తారు. అలా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఏడాదిలో 1206 మొబైల్ ఫోన్ లను దొరకబట్టి బాధితులకు అప్పగించారు.గతంలో ఫోన్ పోయిందంటే ఇక దొరకదు అనే అభిప్రాయం ఉండేది. ఫోన్ పోయిందంటే సర్వం కోల్పోయినట్లు ఫీల్ అయ్యేది. కానీ పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ ఎక్కడ పోయినా మళ్లీ మన చేతికి అందే సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. 2023 ఏప్రిల్ నెలలో CEIR విధానం అందుబాటులోకి రావడంతో దాన్ని ఉపయోగించి కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఏడాది కాలంలో పోయిన 1206 మొబైల్ ఫోన్ లను దొరకబట్టి సంబందికులకు అప్పగించారు.కరీంనగర్ సైబర్ క్రైమ్ సెల్ పోలీసులు ఒకే రోజు 162 మొబైల్ ఫోన్ లను గుర్తించి బాధితులకు అప్పగించారు. కరీంనగర్ సీసీఎస్ ఏసీపీ కాశయ్య ఆద్వర్యంలో కరీంనగర్లో 162 మందికి, హుజురాబాద్ లో 50 మందికి ఫోన్ లను అందజేశారు పోలీసులు. CEIR ఆధునిక సాంకేతిక వినియోగం ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లు గుర్తించడం గతంలో కంటే సులభతరం అవడమే కాకుండా మంచి ఫలితాలను అందిస్తున్నామని ఏసిపి కాశయ్య తెలిపారు.ఈ విధానాన్ని ఉపయోగించి ఇప్పటివరకు కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా పోగొట్టుకున్న 1206 మంది మొబైల్ ఫోన్ లను గుర్తించి బాధ్యులకు అప్పంగించటం జరిగిందని తెలిపారు. సెల్ ఫోన్ లను కనిపెట్టేందుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అభినందించారు.

# కేసీఆర్ వల్లే తెలంగాణ సాధ్యమైంది

■ చల్లా ధర్మారెడ్డి

**జయభేరి, పరకాల, నవంబర్ 29:**



కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం దీక్ష దివస్ సందర్భంగా హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో వరంగల్ పట్టణంలోని నాని గార్డెన్స్ లో జరుగుతున్న కార్యక్రమాల్లో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. మొదటగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. దీక్షా దివస్ అనేది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగం. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమతి స్థాపకుడు కేసిఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమానికి తెరలేపారు. ఇదే తేదీన 2009లో తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు. సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటుచేసిన దీక్షా స్థలం వద్దకి బయల్దేరిన కేసీఆర్ వాహనాన్ని కరీంనగర్ మానేరు బ్రిడ్జ్ సమీపంలో పోలీసు బలగాలు, రిజర్వ్ పోలీస్ బెటాలియన్లు చుట్టుముట్టి అడ్డుకున్నారు. కేసీఆర్ ని వాహనం నుంచి బలవంతంగా దించివేయడంతో రోడ్డుమీదే ధర్నా చేస్తుండడంతో ఖమ్మం జైలుకు తరలించారు. ఆ జైలులోనే తన దీక్షను ప్రారంభించారు. ఆ దీక్ష ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ గతిని మార్చేసింది ఊరూవాడను ఏకం చేసింది. నాలుగున్నర కోట్ల గొంతుకలు ఒక్కటయ్యేలా చేసింది. మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడేలా చేసింది. తెలంగాణ ఆకాంక్షను ఢిల్లీకి ఎలుగెత్తేలా చేసింది. తెలంగాణ రాష్ట్ర సాధనకు పునాది పడింది. 2009 డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లుగా ప్రకటన వెలువడిన తరువాత తన 11 రోజుల దీక్షను విరమించిన కేసీఆర్. ఈ నిరాహారదీక్ష యావత్ భారత రాజకీయ వ్యవస్థను కుదిపివేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వమే ప్రకటించేలా చేసింది. దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చేలా చేసింది. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన ఆమరణ దీక్ష మైలురాయిగా నిలిచింది. నవంబర్ 29 తేదీని తెలంగాణ ప్రజలు మరిచిపోలేని రోజు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన కొనసాగించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి పారదర్శకంగా ప్రజలకు చేరవేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసిన ఘనత ఆయనది. తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా దిక్సూచిలా మార్చిన మహనీయుడు కేసీఆర్. బీడుబారిన భూములను కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీళ్లతో పచ్చని పంటపొలాలుగా మార్చిన అపర భగీరథుడు కేసీఆర్. మిషన్ కాకతీయ గొలుసుకట్టు చెరువులకు పునర్జీవం పోశారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ గోదావరి జలాలు అందించి తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపారు. కేసీఆర్ తెలంగాణ తేవడం వల్లే నేడు రేవంత్ రెడ్డి సిఎం అయ్యారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ ఫోటోకి పొద్దున లేవగానే రోజు దండం పెట్టి బయటికి వెళ్లాలి. నాడు సోనియా అన్న నువ్వు నేడు ఆమె కాళ్ళు కడిగి నెత్తిన నీళ్ళు చల్లుకోవాలనడానికి సిగ్గుండాలి. ఈ మాట ప్రజల్లోకి వచ్చి చెప్పు అప్పుడు తెలుస్తది. ఆరు గ్యారెంటీలు అమలు చెయ్యలేక, ప్రజలకు సమాధానం చెప్పలేక డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. తన స్వంత నియోజకవర్గంలో తిరగలేని స్థితిలో రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా ఇన్చార్జిలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవి, జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ , మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, నన్నపనేని నరేందర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఅర్ఎఫ్ చెక్కుల పంపిణి

■ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
■ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్షం

**జయభేరి, పరకాల, నవంబర్ 29:**



పరకాల నియోజకవర్గంలో శుక్రవారం సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో సంగెం, 17 వ డివిజన్ కి చెందిన అర్హులైన 54 మంది లబ్ధిదారులకు 16 లక్షల 500 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిఎం అర్ ఎఫ్ పేద ప్రజలకు వరమని గతంలో ఎమ్మెల్యే, ఎంపి ల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పార్టీలకు అతీతంగా పంపిణీ చేసామని అన్నారు.

## నేత్రపర్వంగా శివపార్వతుల కళ్యాణ వైభోగం

**జయభేరి, వర్గల్, నవంబర్ 29 :**



వర్గల్ శంభుగిరి కొండ గుహల్లో వెలసిన అన్నపూర్ణ సమేత స్వయంభూ శ్రీ శంభు లింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం శుక్రవారం ఆలయ అర్చకులు వీరభద్ర స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కన్నుల పండువగ ఘనంగా జరిగింది. స్వామి వారి సన్నిధిలో గురువారం అర్ధరాత్రి నుండి భద్రకాళి ప్రస్తాయనం విశేష పంచామృత అభిషేక సేవలు వైభవంగా జరిగాయి.అలాగే శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామ



పురా వీధుల్లో పల్లకి సేవపై ఊరేగింపుగా తీసుకువచ్చి అందంగా అలంకరించిన పచ్చని పందిళ్ళలో అధిష్టింపజేసి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి పునీతులైనారు. అనంతరం అగ్నిగుండ ప్రవేశాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు శివ స్వాములు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాలను అందజేశారు.

## కెసీఆర్ కోసమే త్రిబుల్ ఆర్

■ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చండి

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 29 :**



అభివృద్ధి పేరిట పచ్చని పంట పొలాలను లాక్కుంటూ రైతులను అడ్డ కూలీలుగా మారుస్తున్నారని రీజినల్ రింగ్ రోడ్డు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో త్రిబుల్ ఆర్ నెంటూర్,సామల పల్లి ,బేగంపేట్, జగదేవ్పూర్, ఇటక్యాల రోడ్డు నిర్మాణం కోసం భూముల సర్వే కోసం వస్తున్న అధికారులకు తమ గోడు వెళ్లబోసుకుంటూ ఆవేదన చెందుతున్నారు 2019లో త్రిబుల్ ఆర్ నిర్మాణం కోసం అలాట్మెంట్ జరగగా కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థంతో మాజీ సీఎం కేసీఆర్ త్రిబుల్ ఆర్ తనకు అనువుగా ఉంటుందని తన ఫామ్ హౌస్ దగ్గర నుండి రోడ్డు అలాట్మెంట్ ను మార్చుకున్నారని కేంద్ర ప్రభుత్వ నిబంధన ప్రకారం నగరానికి 60 కిలోమీటర్లు దూరంలో రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని నిబంధన ఉన్నప్పటికి గజ్వేల్ నియోజకవర్గంలో తమలాంటి పేద రైతుల నుండి మల్లన్న సాగర్ నిర్మాణం కోసం రోడ్ల కోసం కాలువల కోసం భూములను లాకుంటే తాము ఎలా బతికేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో త్రిబుల్ ఆర్ అలాట్మెంట్ ను మార్చాలని వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం తమ భూములు లాక్కుంటే కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యకు పాల్పడతామని నిర్వాసితులు మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో, మల్లేష్, జోసప్, కనకరాజు, కార్తీక్, అంజయ్య, పాపయ్య ,సత్య,మహేష్, రాజమలీయ్య తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక వర్గాల "ఆశాదీపం" సిపిఎం పార్టీ

■ మహాసభలను జయప్రదం చేయండి
■ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి పిలుపు

**జయభేరి, గజ్వేల్, నవంబర్ 29 :**

సిపిఎం పార్టీ ప్రస్థానంలో సిద్దిపేట జిల్లాలోని పారిశ్రామిక కేంద్రంలోని ప్రాంతలలో కార్మికుల సంక్షేమానికి,ఉద్యోగ భద్రత కు కార్మికుల గొంతుక గా ఉంటూ అనుక్షణం కార్మికులను చైతన్య పరుస్తూ కార్మిక వర్గాల "ఆశాదీపం" గా కార్మికుల సంక్షేమానికి నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి కార్మిక వర్గాలకు పిలుపునిచ్చారు. గజ్వేల్ లోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమలలో కార్మికుల సమస్యలను వెలుగులోకి తేవడం ద్వారా చాల పరిశ్రమలలో పిఎఫ్, ఈఎస్ఐ లాంటివి కార్మికులకు యాజమాన్యం చెల్లించే విధంగా కృషి చేసిన పార్టీ సిపిఎం అని అన్నారు అనేక పరిశ్రమలలో కార్మికులపై యాజమాన్యం వేధింపులతో విధులకు అనుమతించకపోతే కార్మికులు చేసిన పోరాటానికి మద్దతు ఇవ్వడంతో పాటు అధికారుల జోక్యంతో సమస్య పరిష్కారానికి చొరవ చూపి కార్మికులను విధులకు తీసుకునే విధంగా కృషి చేయడంతో పాటు పలు పరిశ్రమలలో కార్మికులు ప్రమాదాలకు గురై నష్టపోతే వారికి పరిహారాలు అందించడంలో మరియు ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికులకు నష్టపరిహారం అందించడంలో కార్మికుల కుటుంబాల సంక్షేమానికి చేయూతనిచ్చే పార్టీ సిపిఎం అని అన్నారు గజ్వేల్ ,కరకపట్ల, వర్గల్, ములుగు ప్రాంతాలలోని పరిశ్రమలలో కార్మికులకు ఉద్యోగ భద్రత, సంక్షేమ సౌకర్యాలు యాజమాన్యాలు పట్టించుకునే విధంగా కృషి చేస్తూ కార్మిక వర్గాలకు చట్టాలపై అవగాహన కల్పించడం సంక్షేమ కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు కార్మికులను చైతన్య పరుస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను రద్దుచేసి కార్మిక చట్టాల సవరణ పేరుతో లేబర్ కోడ్ లు తీసుకొచ్చినప్పుడు లేబర్ కోడులను వ్యతిరేకిస్తూ వాటి వలన కార్మికులకు జరిగే నష్టాలను పార్లమెంటులో అసెంబ్లీలో కార్మికుల గొంతుగా వినిపించిన పార్టీ సిపిఎం పార్టీ అన్నారు గతంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన సవరణ చేయుట కొరకు కార్మిక సంఘాలు కార్మికులు చేసిన పోరాటాలకు మద్దతు తెలుపుతూ ప్రభుత్వ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా గత ప్రభుత్వం షెడ్యూల్డ్ ఎంప్లాయ్మెంట్ రంగాలలోని కొన్ని రంగాలలో పద్దెనిమిది వేల రూపాయల నోటిఫికేషన్ తేవడంలో వాటి అమలుకు సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసిందని అన్నారు అసంఘటిత రంగ కార్మికులైన హమాలి, ట్రాన్స్పోర్ట్ ,భవన నిర్మాణ కార్మికుల స్థితిగతులపై ప్రభుత్వ, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారు శ్రమ దోపిడీ గురికాకుండా వారి సంక్షేమానికి ప్రభుత్వం తీసుకునే పథకాలు కార్మికులకు అందే విధంగా మరియు వీటితో పాటు స్కీం వర్కర్లు అయిన అంగన్వాడి,ఆశ,మధ్యాహ్న భోజనం,ఐకెపి,మెప్మా, గ్రామ పంచాయితీ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి వారి పెండింగ్ జీతాలు వారికి రావాల్సిన ఇతర అంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ద్వారా వారి సేవలు ప్రజలకు ప్రభుత్వానికి తెలపడం లో సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు సమాజాభివృద్ధి లో కార్మిక వర్గాల ప్రాధాన్యతను గుర్తించి వర్గ పోరాటాల ద్వారానే సమ సమాజాన్ని సాధించాలని కార్మిక వర్గ సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ఎంచుకొని పనిచేస్తున్న సిపిఎం పార్టీని అన్ని రంగాల కార్మిక వర్గాలు ఆదరించాలని కోరినారు.

# వ్యవసాయం దండుగ కాదు పండగ

- త్వరలో.. ముంపు గ్రామాలను సందర్శించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- గజ్వేల్ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు
- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**జయభేరి, గజ్వేల్, నవంబర్ 29 :**

వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని, ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ 2 లక్షల పంట రుణమాఫీ చేసిన ఘనత సీఎంకు దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం గజ్వేల్ లో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు వెంకట్ నర్సింహారెడ్డిలతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అర్హులైన రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంమని, వివిధ కారణాలతో నిలిచిపోయిన రైతుల ఖాతాలలో సైతం ఒకటి రెండు రోజులలో జమ కానున్నట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రైతు సంబరాలను శనివారం మహబూబ్ నగర్ లో నిర్వహించి అన్నదాతల కోసం చేపడుతున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయరంగ అభివృద్ధికి సాహసోపేత, ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వము దక్కించుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితులను నమ్మించి నట్టేట ముంచిన కేసీఆర్ ప్రస్తుతం ముఖం చాటేస్తుస్తున్నట్లు ఎద్దేవా చేశారు. సర్వం కోల్పోయిన బాధితులను కల్వకుండా కేసీఆర్ వారి ఉసురు పోసుకుంటున్నట్లు పేర్కొన్నారు.అయితే ముంపు బాధితుల కష్టాలు తెలిసి సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే వారితో ముఖాముఖి నిర్వహించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపనున్నట్లు చెప్పారు. గజ్వేల్ అభివృద్ధికి అవసరమైన మేర నిధులు కేటాయిస్తుండగా, సుమారు రూ 20 కోట్ల నిధులతో వివిధ పనులు చేపట్టినట్లు చెప్పారు. ప్రజలకు అవసరమయ్యే పనులు చేయకుండా కేవలం కమిషన్ల కోసమే గజ్వేల్ లో అభివృద్ధి పేరిట కమిషన్ల కోసం కేసీఆర్ వివిధ భవనాలు నిర్మించగా, ప్రస్తుతం వాటి ఆలన పాలన కరువైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమంపై చిత్తశుద్ధి లేని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేయడమే పనిగా పెట్టుకోగా, గత ప్రభుత్వ హయాంలో ప్రతి శాఖలోనూ అవినీతి, అక్రమాలు బహిర్గతమవుతున్నట్లు విమర్శించారు. వాటిని తప్పుదారి పట్టించడానికే హరీష్ రావు, కేటీఆర్ ప్రజలను రెచ్చగొడుతుండగా, ప్రజలు వారి ఆరోపణలు, విమర్శలను విశ్వసించడం లేదని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఎలాంటి గ్రూపులు, వర్గాలు లేవని పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయమే తమ శిరోధార్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, కిష్టా గౌడ్, మాజీ ఎంపీపీ మోహన్, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు జహీర్, గాడిపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, హరినాథ్, నర్సింహరెడ్డి, లక్ష్మారెడ్డి, నేత నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# చెకుముకి టాలెంట్ పరీక్షలో విద్యార్థినిల ప్రతిభ

**జయభేరి, కొండమల్లేపల్లి :**

జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో బహుమతి గెలుపొందడం జరిగింది నల్లగొండ లో జరిగిన జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలో కొండమల్లేపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారు. అనంతరం నల్లగొండ జిల్లా డి ఆర్ ఏ పి డి శేఖర్ రెడ్డి విద్యార్థినిలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. చెకుముకి పోటీల్లో పాఠశాల విద్యార్థినిలు ఇడుకోజు నందిని, 10 తరగతి, గుడ్లనరం శివాణి 9వ తరగతి,, షేక్ సోనీ 8వ తరగతి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వరరావు విద్యార్థులను అభినందించారు. ఈ కార్య క్రమంలో గైడ్ టీచర్ కట్టెబోయిన శ్రీనివాసులు, ఉపాధ్యాయులు భాను, ప్రకాష్ పాల్గొన్నారు. చెకుముకి పోటీల్లో ప్రథమ బహుమతి సాధించడం పట్ల విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో పాటు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

# సీసీ కెమెరాల నిఘాలో కొండమల్లేపల్లి పట్టణం

- ఎస్సై ముత్యాల రామ్మూర్తి



**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి పట్టణం సీసీ కెమెరాల నిఘాలో ఉందని కొండమల్లేపల్లి మండల ఎస్సై ముత్యాల రామ్మూర్తి అన్నారు ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ ప్రధాన రహదారులు, కూడళ్లలో 33 అత్యాధునిక కెమెరాలు ఉన్నాయని, 24 గంటలు పోలీసుల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. మండల పరిధిలో 17 మంది రౌడీ సీట్ నేరస్తులు ఉన్నారని, నిత్యం వారి కదలికలను గమనిస్తున్నామన్నారు. వారి ప్రవర్తనను బట్టి సత్ప్రవర్తన గల వారిని కేసుల నుండి విముక్తి కలిగించేందుకు సహకరిస్తామన్నారు. సీసీ కెమెరాల సహకారంతో కొండమల్లేపల్లి లో జరిగిన రోడ్డు ప్రమాదాలు, ద్విచక్ర వాహనాల దొంగతనాల వంటివి గుర్తించడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలను పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేసి 24 గంటలు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు ఎవరు సాహసం చేసి దొంగతనాలకు పాల్పడిన, నేరాలకు పాల్పడిన చట్టపరమైన శిక్షార్హులేనని అన్నారు. కఠిన చర్యలు ఉంటాయన్నారు. చౌరస్తా కావడంతో రాత్రి వేళలో పెట్రోలింగ్ చేస్తున్నామన్నారు ఎవరికైనా అనుమానం కలిగిన వ్యక్తులు కనిపిస్తే 100కు డయల్ చేయాలని ఎస్ఐ రామ్మూర్తి పేర్కొన్నారు. వ్యాపార సముదాయాలలో కూడా యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారని గుర్తు చేశారు .ఇంకా ఎవరైనా సీసీ కెమెరాలు పెట్టకపోతే వెంటనే అమర్చుకోవాలని సూచించారు.

# దీక్ష దివస్ బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**జయభేరి, దేవరకొండ :**

బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నల్లగొండ జిల్లాలో చేపడుతున్న దీక్ష దివస్ కార్యక్రమానికి బయలు దేరిరిన చందంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు. జర్పుల లోక్య నాయక్ మాజీ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు, చందంపేట మండల మాజీ జెడ్పిటిసి బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మూడుదండ్ల మాజీ ఎంపిటీసీ ఇస్లావత్ సునీత, బాలవర్ధిరాజు, నాయకులు చంధ్య నాయక్ ,రామకోటి నాయక్ ,గోపాల్ నాయక్, బాలోజీ నాయక్, తిరుపతి నాయక్ ,శంకర్ నాయక్, బిక్కు నాయక్ ,రవి నాయక్, బలరాం నాయక్ ,మోతిలాల్ నాయక్, జడ్డి నాయక్, బలరాముడు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.



# పట్నం నరేందర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట

**జయభేరి, హైదరాబాద్:**

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు లో ఊరట కలిగింది. నరేందర్ పై నమోదైన 3 ఎఫ్ఐఆర్ లలో రెండింటిని హైకోర్టు కొట్టేసింది. ఒకే ఘటనలో 3 ఎఫ్ఐఆర్ ల నమోదును నరేందర్ రెడ్డి సవాల్ చేసారు. నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని నరేందర్రెడ్డి వాదన. నరేందర్ తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన హైకోర్టు, రెండింటిని కొట్టేసింది.!



# వంద మార్కులకు టెన్త్ ఎగ్జామ్స్

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 29:**

తెలంగాణలో పదో తరగతి పరీక్షల్లో కీలక మార్పులు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులను జారీ చేసింది. ఇకపై వంద మార్కులకు ఎగ్జామ్ జరగనుంది. ఇంటర్నల్ మార్కులను పూర్తిగా ఎత్తివేసింది. ఇప్పటి వరకు 80 మార్కులకు వార్షిక పరీక్ష జరగగా... 20 మార్కులు ఇంటర్నల్ కోసం కేటాయించారు. అయితే సర్కార్ తాజా నిర్ణయంతో 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ నిర్ణయం అమల్లోకి రానుంది.మరోవైపు తెలంగాణ పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజును స్వీకరిస్తున్నారు. నవంబర్ 28వ తేదీ వరకు ఎలాంటి రుసుం లేకుండా విద్యార్థులు ఫీజు చెల్లిచుకోవచ్చు. మరోవైపు నిర్దేశించిన గడువు దాటితే... రూ.50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2 వరకు ఫీజు చెల్లించుకోవచ్చు. రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 వరకు ఫీజు చెల్లించవచ్చు. ఇక రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 21 వరకు చెల్లించుకునే అవకాశం ఉంటుంది.రెగ్యూలర్ విద్యార్థులు అన్ని పేపర్లకు కలిపి రూ. 125 ఫీజు చెల్లించాలి. మూడు పేపర్ల లోపు ఉంటే రూ. 110గా చెల్లించాలి. మూడు పేపర్ల కంటే ఎక్కువ బ్యాక్ లాగ్స్ ఉన్న విద్యార్థులు రూ. 125 చెల్లించాలి.ఒకేషనల్ విద్యార్థులు అదనంగా రూ. 60 చెల్లించాలి.https://www.bse.telangana.gov.in/ వెబ్ సైట్ లోకి వెళ్లి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.మరోవైపు ఫీజు చెల్లింపు ఇబ్బందులకు పరిష్కరించేలా ప్రభుత్వ పరీక్షల విభాగం చర్యలు చేపట్టింది. ఆన్ లైన్ లోనే పరీక్షల ఫీజును చెల్లించేలా ఆప్షన్ తీసుకొచ్చింది. పరీక్షల ఫీజు చెల్లించాలంటే విద్యార్థులు చదివే పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఫీజు రుసుం కట్టాలి.ప్రధానోపాధ్యాయుడు లేదా పాఠశాలల సిబ్బంది బ్యాంకుకు వెళ్లి చలానా తీసేవారు. ఇదంతా కూడా పని భారంగా మారిపోయింది. ఈ సమస్యలకు చెక్ పెట్టేలా వెబ్ సైట్ లో ఆన్ లైన్ పేమెంట్ ఆప్షన్ తీసుకొచ్చారు. ప్రాధానోపాధ్యాయులకు కేటాయించే వివరాల ద్వారా లాగిన్ అవుతారు. నేరుగా ఆన్ లైన్ లోనే ఫీజు చెల్లిస్తారు. ఫీజు చెల్లించిన 24 గంటల్లోపు స్టేటస్ అప్డేట్ అవుతుంది. https://bse.telangana.gov.in/SSCADMFRFY/Account/Login.aspx లింక్ పై క్లిక్ చేసి ప్రాసెస్ చేసుకోవాల్సి ఉంటుంది.ఫీజుల చెల్లింపుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేలా పరీక్షల విభాగం మరికొన్ని చర్యలను కూడా చేపట్టింది. జిల్లాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించటంతో పాటు హెల్ప్ లైన్ నెంబర్లను కూడా తీసుకొచ్చింది.



## తాగూర్ ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకి
# కోటి రూపాయలు నష్టపరిహారం ప్రకటించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టిడిమాండ్






**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మా సిటీలోని తాగూర్ ఫార్మా కంపెనీలో విషవాయువులు లీకైన ఘటనలో 27మంది కార్మికులు అస్వస్థకు గురవ్వగా ఇద్దరూ మృతి చెందారు. మృతి చెందిన కార్మికులు కుటుంబాలకికోటి రూపాయాలు నష్టపరిహారం ఇవ్వాలని, అస్వస్థకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి కంపెనీ యాజమాన్యం పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూశుక్రవారం లంకెలపాలెం జంక్షన్ లో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రమాదంలో మృతి చెందిన కార్మికు కుటుంబాలకి కార్మిక శాఖ మంత్రి బాధ్యతారహితంగా కేవలం 40 లక్షల మాత్రమే ప్రకటించడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాలో పరవాడ ఫార్మాసిటీ లో సెనర్జీన్ లో మృతి చెందిన కార్మిక కుటుంబాలకి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించి పక్కనే ఉన్న తాగూర్ పరిశ్రమలో మృతులకి కేవలం 40 లక్షల ప్రకటించి కార్మిక శాఖ మంత్రి యాజమాన్యాలకి అండగా నిలిచారని మండిపడ్డారు. ముద్దుల కుటుంబాల కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని గని శెట్టి హెచ్చరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు కమిటీలు వేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఆ కమిటీలు ఇచ్చిన నివేదికలను బహిర్గతం చేసి ప్రమాదాలకు కారణమైన కంపెనీ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వలనే ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ప్రమాదాలకు కారణమైన కంపెనీపై సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

# 6 కిలోల గంజాయి పట్టివేత

- గుట్టు చప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్టు



**జయభేరి, నవంబర్ 29:**

గుట్టు చప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శామీర్ పేట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒడిషా రాష్ట్రం మల్కన్ గిరి జిల్లాకు చెందిన రాజు సీల్ మరియు తుర్కపల్లి గ్రామానికి చెందిన షేక్ సైదులు ఇద్దరు తాము పనిచేసే చోట తక్కువ జీతం వస్తుండడంతో తొందరగా డబ్బు సంపాదించాలనే దురాలోచనతో గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతుండే వారు. ఈ క్రమంలో రాజు సీల్ ఓడిస్సా లోని ఏజెన్సీ నుంచి తక్కువ ధరకు గంజాయిని తీసుకువచ్చి ఇక్కడ సైదులుతో కలిసి అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. ఈ క్రమంలోనే వారు తీసుకువచ్చిన గంజాయిని శుక్రవారం విక్రయించేందుకు కీసర నుండి తుర్కపల్లి వైపునకు వెళ్తున్నారు. అయితే పోలీసులకు గంజాయి రవాణాపై సమాచారం అందడంతో శామీర్ పేట్ పోలీసులు రోటరీ వన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. అయితే వీరు ఇద్దరు పోలీసులను చూసి వారి వాహనం వెనక్కి తిప్పుతుండగా పోలీసులు వారిని పట్టుకుని వారి వద్ద ఉన్న బ్యాగులను చెక్ చేశారు.

బ్యాగులో సుమారు 6 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అయితే తమకు వచ్చే జీతం సరిపోక విలాసవంతమైన జీవితాన్ని ఆస్వాదించడం కోసం ఈ గంజాయిని తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు వారు వెల్లడించారు. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు డి ఐ గంగాధర్, శామీర్ పేట ఎస్ఐ దశరథ్ లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్లు,పాల్గొన్నారు.

# మహా అన్న ప్రసాదం కార్యక్రమం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ వి అంజిగౌడ్‌కరుణ పెళ్లిరోజు సందర్భంగా దేవరకొండ తుల్చమ్మకుంట శ్రీ ప్రసన్నా ఆంజనేయ స్వామి దేవాలయంలో మహాఅన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అంజి గౌడ్ కౌన్సిలర్ మాట్లాడుతూ పుట్టినరోజులు






పెళ్లిరోజుల కు కేకులు పార్టీలు అని వేస్ట్ ఖర్చు చేయకుండా నలుగురికి మంచి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు స్వీకారం చుట్టాలని తెలియజేసినారు. ఆంజనేయ స్వాములు అంజి గౌడ్ కౌన్సిలర్ దంపతులను నిండు నూరేళ్లు ఆయు ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు సిద్ధించాలని స్వాములు ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమానికి గురు స్వాములు,స్వాములు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.




# ఇలాంటి కేరక్టర్‌ని ఎవరూ ఊహించరు

'గంగూభాయ్ కతియావాడీ' తర్వాత సంజయ్‌లీలా బన్సాలీ దర్శకత్వంలో అలియాభట్ చేస్తున్న సినిమా 'లవ్ అండ్ వార్'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో శరవేగంగా జరుగుతున్నది. అలియా, విక్కీ కౌశల్‌పై కీలక సన్నివేశాలను బన్సాలీ తెరకెక్కిస్తున్నారు. రణబీర్ కపూర్ ఇందులో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా గురించి ఇటీవల అలియా మీడియాతో మాట్లాడింది. 'లవ్ అండ్ వార్' ఓ పిరియాడిక్ డ్రామా. ఓ కొత్త ప్రపంచాన్ని తెరపై ఆవిష్కరించే పనిలో ఉన్నారు సంజయ్‌లీలా బన్సాలీ. ప్రేక్షకుల్ని కొన్ని దశాబ్దాల వెనక్కి తీసుకెళ్లనున్నారాయన. ఆయన దర్శకత్వంలో మళ్లీ నటించడం చాలా ఆనందంగా ఉంది. ఇందులో నా పాత్ర డిఫరెంట్‌గా ఉంటుంది. ఇలాంటి కేరక్టర్‌ని ఎవరూ ఊహించరు. నటిగా నాలోని కొత్తకోణాన్ని 'గంగూభాయ్' ఆవిష్కరించింది. అలాగే ఈ సినిమాలో కూడా కొత్త అలియాను చూస్తారు. 2026 మార్చి 20 వరకూ వెయిట్ చేయండి.' అంటూ చెప్పుకొచ్చింది అలియాభట్.






# వడ్డీతో సహా తిరిగొస్తుంది!

దక్షిణాది సినీరంగంలో నయనతారధనుష్ మధ్య నెలకొన్న వివాదం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే నయనతార జీవితం ఆధారంగా రూపొందించిన 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీ విషయంలో మొదలైన వివాదం మరింత జటిలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కర్మ సిద్ధాంతాన్ని ఉదహరిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో నయనతార పెట్టిన పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. 'కర్మ సిద్ధాంతం ఏం చెబుతుందంటే.. అబద్ధాలతో పక్కవారి జీవితాన్ని నువ్వు ధ్వంసం చేస్తే.. దానిని ఓ అప్పుగా భావించు. అది సరైన సమయంలో వడ్డీతో సహా నీ దగ్గరకే వస్తుంది' అంటూ నయనతార తన పోస్ట్‌లో పేర్కొంది. ధనుష్‌ను ఉద్దేశించే ఆమె ఈ పోస్ట్‌ను పెట్టిందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ఇక ధనుష్‌నయనతార వివాదం పూర్వపరాల్లోకి వెళితే.. 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' డాక్యుమెంటరీలో నయనతార నటించిన 'నానుమ్ రౌడీ దాన్' సినిమా వీడియోలను కొన్నింటిని వాడుకున్నారు. ఈ సినిమా సమయంలో దర్శకుడు విఘ్నేష్‌శివన్‌తో ప్రేమలో పడింది నయనతార. అందుకే ఆ సినిమా క్లిప్స్‌ను తన డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలని భావించింది నయనతార. అందుకు చిత్ర నిర్మాత ధనుష్ నుంచి అనుమతి లభించలేదు. మూడు సెకన్ల పాటు వాడిన వీడియో క్లిప్‌ను తీసివేయాలని, లేకుంటే పరిహారంగా 10కోట్లు చెల్లించాలని నయనతారకు ధనుష్ లీగల్ నోటీసులు పంపించాడు. దీనితో ఆగ్రహం చెందిన నయనతార.. ధనుష్ తీరును తప్పుబడుతూ ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. అక్కడ మొదలైన వివాదం ధనుష్ వరుసగా ఇస్తున్న కోర్టు నోటీసులతో ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పరోక్షంగా ధనుష్‌ను ఉద్దేశించి నయన్ ఈ పోస్ట్ పెట్టిందని చెన్నై సినీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

# 'సూసేకి అగ్గిరవ్వ మాదిరే'

## పాటకు స్టెప్పులేసిన అల్లు అర్జున్, రష్మిక..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ముంబైలో ఘన స్వాగతం లభించింది. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పుష్ప 2 ది రూల్. బ్లాక్ బస్టర్ చిత్రం పుష్పకి సీక్వెల్‌గా ఈ సినిమా వస్తుడటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా డిసెంబర్ 05 వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 06 రోజులు కూడా లేకపోవడంతో వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ఇప్పటికే ట్రైలర్ లాంఛ్ వేడుకను బీహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో నిర్వహించగా.. ఈ ఈవెంట్ సూపర్ హిట్ అవ్వడమే కాకుండా.. సుమారు 2 లక్షల మందికి పైగా హాజరయ్యారు. తాజాగా ముంబైలో ప్రెస్ మీట్ నిర్వహించింది చిత్రబృందం. ఈ వేడుకకు అల్లు అర్జున్‌తో పాటు రష్మిక, నిర్మాతలు రవి శంకర్, నవీన్ తదితరులు హాజరయ్యారు. అయితే ఈ సినిమా గురించి అల్లు అర్జున్ మాట్లాడిన అనంతరం చివరిగా రష్మికతో కలిసి పుష్ప 2లోని సూసేకి అగ్గిరవ్వ మాదిరే పాటకు స్టెప్పులేశాడు. ఇద్దరు కలిసి డాన్స్ చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com